రాగం :　　తాళం :　　గానం :

రచన : ద్విభాష్యం శ్రీలక్ష్మీవందనం　　సంగీతం : కె. రామాచారి

# 101. ఓహో..మేఘ

ప ||　ఓహో... మేఘమాలిక... సరసీరుహమాలిక
మధువని గీతిక మకర చంద్రిక　|| ఓహో..మేఘ ||

చ || 1　కల్హార దీపకలు కరిగే వసంతాలు
కౌముది కాంతుల మురిసే మరందాలు
నీ మేని సొగసున ప్రభవించు నాదాలు
నన్ను మురిపించేటి ఆ మధుర గానాలు　|| ఓహో..మేఘ ||

చ || 2　చెంగల్వ సొగసులు నీ లోని హోయలు
వన్నెలొలికించేటి వయ్యారి సిరులు
మువ్వంపునటనాల మోహన రాగాలు
నీ గుండె సవ్వళ్ళు మేఘ సందేశాలు　|| ఓహో..మేఘ ||